UTF
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
Ph No: **27677242;** Fax No: **27650366;email: aputf2000@yahoo.com**

**ప్రెస్‌నోట్** తేది: 04.05.2013

# ఉపాధ్యాయ బదిలీలకు మార్గదర్శకాలు జారీ - యుటియఫ్

ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి పాఠశాల విద్య కమీషనర్ & డైరెక్టరుగారు ఆర్.సి నం.1485/డి3-1/2013, తేది.4.05.2013 ద్వారా కొన్ని సూచనలు జారీ చేయనైనది.

**వీటిలో ముఖ్యాంశాలు :**

1. నాల్గవ క్యాటగిరీ పాఠశాలలను పంచాయితీరాజ్ పర్యవేక్షక ఇంజనీరును సంప్రదించి రోడ్డులేని ఆవాసాలను గుర్తించి జిల్లా కలెక్టరుగారు నోటిఫై చేస్తారు.
2. జిఓ 610కు సంబంధించిన ఉపాధ్యాయులు తేది.01.06.2001కి ముందు నియమించబడి, ఎనిమిది సంవత్సరాల సర్వీసు ఆ పాఠశాలలో పూర్తి చేసుకున్న వారికి బదిలీ అవకాశము కల్పించారు.
3. ప్రతి ఉపాధ్యాయుడు ఆన్‌లైన్‌లో ఒకసారి మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.
4. భార్యా / భర్తల కేసులో గత సంవత్సరము బదిలీ అయిన వారిని రేషనలైజేషన్ ప్రకారము బదిలీ చేయరాదు. తదుపరి సీనియర్‌ను బదిలీ చేస్తారు.
5. ఈ సంవత్సరం 100% ఎన్‌రోల్‌మెంట్, డ్రాప్‌అవుట్ తగ్గుదల, మంచిగా డ్యూటీ చేసిన వారికిచ్చే 10 పాయింట్లు లేవు. ఇప్పటి వరకు ఎస్‌పిడి గారు కాని, ఆర్ఎంఎస్ఏ డైరెక్టరుగారు కాని అటువంటి సర్టిఫికెట్లు ఇవ్వలేదు.
6. తేది.01.05.2013 నాటికి యున్న ఖాళీలన్ని బదిలీలకు చూపెట్టబడును.
7. సంవత్సరముపైగా అనధికారికంగా గైర్హాజరైన వారి స్థానాలను కూడ బదిలీలలో చూపెట్టబడును.
8. కౌన్సిలింగ్ ప్రక్రియ ఉదయం 10 గం॥ల నుండి సాయంత్రము 5 గం॥ల వరకు పూర్తి చేయాలి.
9. 10వ తరగతి పరీక్షలకు సంబంధించిన క్లాజు ఈ సంవత్సరము అమలు చేయరు.

| | | |
|---|---|---|
| **(ఎన్.నారాయణ)** | **(ఎ.నర్సిరెడ్డి)** | **(ఐ.వెంకటేశ్వరరావు)** |
| గౌరవాధ్యక్షులు | అధ్యక్షులు | ప్రధాన కార్యదర్శి |